ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 4 -11-2025 | పేజీలు: 16

## ఆదిలాబాద్ జిల్లాలో చేప పిల్ల ల పంపిణీ కి ఏర్పాట్లు పూర్తి చే యాలి

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 3,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాల్లో చేప విత్త నాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రా ష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్ర మ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలె క్టర్లు, మత్స్యశాఖ అధికారుల తో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ రాజార్షి షా క లెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హా ల్ నుండి పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లాలో చేప విత్తనాల పంపిణీని నవంబర్ నెలాఖ రుకల్లా పూర్తి చేసేందుకు అవ సరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా మత్స్యశాఖ అధికారులతో సమన్వయం చే సుకొని, స్థానిక ప్రజా ప్రతి ని ధులు, సీడ్ స్టాకింగ్ కమిటీతో కలిసి విత్తనాల పరిమాణం, నాణ్యతను పరిశీలించి పంపి ణీ చేయాలని సూచించారు. జిల్లాలో చేప మార్కెట్లు, స్టాళ్ల ఏర్పాటుకు భూమి గుర్తింపు ప నులు వేగవంతం చేయాలని, చేపల ఉత్పత్తి పెంపు కోసం ఉ త్పత్తి కేంద్రాల పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. చేపల పోషక వి లువలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కూడా అధికా రులు ప్రణాళికలు తయారు చేస్తూన్నట్లు తెలిపారు.



# పత్తి రైతుల బాధ చూస్తే కడుపు తరుక్కుపోతోంది

- 12 శాతం కన్నా ఎక్కువ తేమ ఉంటే పత్తి కొంటలేరు
- ఒక్క బండికి రైతులు రూ. 50 వేలు నష్టపోతున్నారు
- వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు స్పందించాలి
- 20-25 శాతం తేమ ఉన్న సరే పత్తి కొనుగోలు చేయాలి
- ఇక్కడి బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే కేంద్రానికి లేఖ రాసి పత్తి రైతు లకు మేలు చేయాలి
- తేమ ఉన్నా, బూజు పట్టిన, మొలకెత్తిన సరే రైతుకు అ న్యాయం చేయవద్దు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురా లు కల్వకుంట్ల కవిత

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 3, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ జిల్లాలో పత్తి మార్కెట్ యార్డ్ లో పత్తి రై తు ల పరిస్థితి చూస్తుంటే ఆ వేదన కలుగుతోందని, కడుపు తరు క్కుపోతుందని జాగృతి అధ్య క్షురాలు కల్వకుంట్ల కవిత అ న్నారు. జనం బాట కార్యక్రమం లో భాగంగా సోమవారం మొ దటి రోజు ఆదిలాబాద్ ప్రాం తంలో పర్యటించారు. మొదట రైతులు పత్తి విక్రయించే మా ర్కెట్ యార్డుకు వెళ్లి రైతుల



2లో

# భార్యను చంపిన భర్తకు యావజీవ కఠిన కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానా

**జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కే ప్రభాకర్ రావు**

**కఠిన శిక్షణ వల్ల నేరాల శాతం తగ్గు ముఖం పడతాయి**

**9 మంది సాక్షుల విచారణ**

**8 నెలలలో విచారణ పూర్తి చే సి నేరస్తునికి శిక్ష విధించి సరైన సమయంలో న్యాయస్థానం ద్వారా న్యాయం నిరూపణ**

**పోలీసు సిబ్బందిని అభినం దించిన జిల్లా ఎస్పీ అఖిల్ మ హజన్ ఐపిఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 3, (ప్రజా జ్యోతి):** నార్నూర్ మండలం భీమ్ పూ ర్ కొలం గూడా గ్రామము లోని నిందితుడు ఆత్రం మారుతి (3 6) గత తేది 04.02.25 అర్థ రాత్రి 11:30 గంటలకు ముద్దా యి ఆత్రం మారుతి తన భార్య అయినా బాధితురాలు ఆత్రం రుక్కు బాయి (26) తో తరు చు నీకు ఎవరితోనో అక్రమ సం బందం ఉన్నది అంటూ ఆమె తో గొడవ పడేవాడు, ఆరోజు బాధితురాలిని కింద పడేసి బం డ రాయితో తల పై, ఛాతి పై కొట్టి చంపినాడు, చంపే సమ యములో ఆమె కేకలు వేయ డం వల్ల చుట్టూ పక్కవాళ్లు అ క్కడికి రావడాన్ని గమనించ డంతో, ముద్దాయి పారిపోయా డు. తదుపరి బాధితురాలి సో దరుడు సిడాం గంగారం ఫిర్యా దు మేరకు అప్పటి నార్నూర్ సీఐ రహీం పాషా ఫిర్యాదును స్వీకరించి క్రైమ్ నెంబర్ 14/ 2 025 %బ%/సెక్షన్ 103 బిఎన్ ఎస్ (302 ఐపిసి) కింద కేసు నమో దు చేసుకుని కేసు దర్యాప్తు జ రిపి, కోర్టు లో చార్జ్ షీట్ దాఖ లు చేయగా, ప్రస్తుత లైసెన్ ఆ ఫీసర్ ఎం. గంగాషింగ్, కోర్టు డ్యూటీ అధికారి జాదవ్ శ్రీని వాస్ లు 9 మంది సాక్షులను కోర్టు లో హాజరుపరచగా పిపి ఏ. ఏ. రహీం నేరాన్ని రుజువు చేయించగా జిల్లా ప్రధాన న్యా యమూర్తి కే ప్రభాకర్ రావు తీ ర్పును వెలువరిస్తూ ముద్దాయి కి (జీవిత ఖైదు, ఎల్ ఐ ఎఫ్) యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు రూ. 1000 జరిమా నా విధించడం జరిగింది అని కోర్టు లైసెన్ అధికారి ఎం. గం గాసింగ్ తెలిపారు. నిందితు డికి శిక్ష పడడంలో పోలీసు యంత్రాంగం కృషిని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐ.పీ. ఎస్. ప్రత్యేకంగా అభినం దించారు.

# ఆదిలాబాద్ జిల్లా పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి

- మొంతా తుఫాన్ కారణంగా ప త్తిలో 25 శాతం తమ వస్తోంది
- తేమ శాతం పెంచే విధంగా చ ర్యలు తీసుకోవాలి
- పత్తిలో తేమ తగ్గివరకు రెండు రోజులు కొనుగోలు నిలిపివేసి షట్ డౌన్ చెయ్యండి
- తెలంగాణ రాష్ట్ర జాగృతి అ ధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

# పత్తి రైతుల బాధ చూస్తే కడుపు తరుక్కుపోతోంది

దీ న గాథను ఆమెపరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ జిల్లాలో వానలు పడు తుండటంతో పత్తి రైతు నష్ట పోతున్నాడని అన్నారు. పత్తి కి తేమ ను పీల్చుకునే గుణం ఉంటుందని, అందుకే ఎక్కువ తేమ శాతం ఉన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పత్తి ఎక్కడ పండిన సరే పత్తి రైతులను ప్ర భుత్వం ఆదుకోవాలని డి మాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని చోట్ల పత్తి రైతు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ఆవేదనతో ఉన్నాడని పేర్కొన్నారు. మా ర్కెట్ కు పత్తి తీసుకొస్తే 12 శా తం తేమ ఉంటేనే సీసీఐ కొను గోలు చేస్తామని చెబుతోందని అన్నారు. అసలు ఇక్కడ ఉన్న ప్రభుత్వానికి, ఎంపీ, ఎమ్మెల్యే లకు మొంథా తుపాను వచ్చిన విషయం తెలియదా? అని ప్ర శ్నించారు ఆదిలాబాద్ లో ఎం పీ, ఎమ్మెల్యే కూడా బీజేపీ వా రే ఉన్నారని, వారికి పత్తి రైతు ను ఆదుకునే బాధ్యత లేదా? అని అన్నారు.పత్తి తేమశాతం ఎక్కువ ఉన్నా సరే కొనుగోలు చేయాలని కేంద్రానికి లేఖ రా యాల్సిన అవసరం ఉందని అ న్నారు?ఈ విషయంలో మేము కలెక్టర్ తో మాట్లాడితే సీసీఐ తో మాట్లాడాలని చెబుతారు. 12 నుంచి 20 శాతం తేమ ఉ న్నా సరే కొనుగోలు చేయండి అంటే రాష్ట్రం ప్రభుత్వం తో మాట్లాడమంటారు. అంటే కేం ద్రంలో అధికారంలోకి ఉన్న బీ జేపీ,రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు రైతులంటే లె క్కలేదా?ఐతే బీఆర్ఎస్, లేదం టే జాగృతి లాంటి సంస్థలే రై తుల గురించి మాట్లాడాలా? అని ప్రశ్నించారు. వరంగల్ రై తు డిక్లరేషన్ లో కాంగ్రెస్ వాళ్లే రైతులకు మేలు చేస్తామని ఎ న్నో హామీలు ఇచ్చారు కదా? అని అన్నారు. ఆదిలాబాద్ లో పత్తి మార్కెట్ లో రైతులను చూస్తుంటే కళ్లలో నీళ్లు వస్తు న్నాయి. కడుపు తరుక్కు పో తుందని అని అన్నారు.ఒక్కో బండికి రైతుకు 50 వేల నష్టం తో ప్రైవేట్ వాళ్లకు పత్తి అమ్ము కుంటున్నారని అన్నారు.ము ఖ్యమంత్రి ముందు జూబ్లీహి ల్స్ ఎన్నిక ప్రచారాన్ని పక్కన పెట్టండి అని సూచించారు. అక్కడ ఏ పార్టీ గెలిచిన ఒరి గేదీ ఏమీ లేదని వ్యాఖ్యానిం చారు. రాష్ట్రంలో రైతుల పరి స్థితి పై సీఎం వెంటనే సమీక్ష చేయాలని డిమాండ్ చేస్తున్నా. 20 నుంచి 25 శాతం తేమ ఉ న్నా సరే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం తరపున చెప్పండి. ఒక్క పత్తి రైతు మాత్రమే కాదు మక్కా, సోయ, వరి రైతుల ప రిస్థితి కూడా ఇలాగే ఉందని ఆయన అన్నారు.గతంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పు డు తేమ, బూజు, మొలకలు వచ్చిన సరే



కొనుగోలు చేసిందని అన్నారు.ఇప్పుడు అదే రూ ల్ కావాలె. ఏ ప్రభుత్వం ఉన్న సరే ఎలాంటి కండిషన్స్ లేకుం డా కొనుగోలు చేయాలని డి మాండ్ చేశారు.తెలంగాణ మీ కు పదవులు రావటానికి తె చ్చుకోలే. రైతులు బాగుండాల ని తెచ్చుకున్నామని అన్నారు.ఇక్కడ ఎమ్మెల్యే పాయల్ శంక ర్ బీజేపీ పక్ష నేత కూడా ఉ న్నారని, ఆయన ప్రధానికి, కేం ద్రమంత్రి తో మాట్లాడి పత్తి రై తులకు మేలు చేయాలని అ న్నారు. 20 నుంచి 25 శాతం తేమ ఉన్న సరే రైతుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేస్తు న్నామని అన్నారు.బీజేపీ నే తలు కనీసం ఒళ్లు నొప్పించు కుంటలేరని ఆవేదన వ్యక్తం చే శారు.యూరియ టైమ్ కు రా దు. అయిన సరే రైతుల పరిస్థి తిని వాళ్లు పట్టించుకుంట లేరు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నారు. వాళ్లు మాట్లాడితే కేంద్రం ఒప్పుకోదా? రైతుల కోసం బీజేపీ నేతలు ఒళ్లు నొ ప్పించుకొని పని చేయాలని, ఈ సమస్య కొత్తది కాదు. తు పాను వచ్చిన సంగతి ఎంపీ లు, ఎమ్మెల్యేలు, కేంద్ర మంత్రు లకు తెలియదా? ఒక్కసారి రై తుల వద్దకు వస్తే గానీ మీకు వాళ్ల బాధ అర్థం కాదని అన్నా రు. మార్కెట్ యార్డ్ లో హమీ లుగా ఉన్న 70 మంది ఆడ బి డ్డలను తొలగించాలని ప్రయ త్నిస్తున్నట్లు తెలిసిందని అ న్నారు.ఏడీ తో మాట్లాడితే ప్ర స్తుతానికి దాన్ని ఆపారని వారి పొట్ట కొట్టవద్దని కలెక్టర్ రాజర్షి షాని కోరుతున్నమని, వారిని పనిలో కొనసాగించాలి.

# ఆదిలాబాద్ జిల్లా పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 3, (ప్రజా జ్యోతి) :** ఆదిలాబాద్ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జాగృతి వ్యవ స్థాపక అధ్యక్షురాలు మాజీ ఎ మ్మెల్సీ కల్వకుంట్ల కవిత డి మాండ్ చేశారు. జాగృతి జనం బాట లో భాగంగా సోమవారం సోమవారం కల్వకుంట్ల కవిత ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిం చారు. ముందుగా ఆదిలాబాద్ చేరుకున్న కవిత కలెక్టర్ చౌక్ లో ఉన్న కొమురం భీం విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. స్థానిక మార్కెట్ యార్డ్ కు వెళ్లి పత్తి రైతుల సమస్యలను అడి గి తెలుసుకున్నారు. అనంత రం పత్తి రైతుల సమస్యపై ఆది లాబాద్ కలెక్టర్ రాజర్షి షా తో జాగృతి అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత మాట్లాడుతూ రైతులకు మేలు చేసేలా సమ స్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దీంతో తన పరిధిలో ఏమీ లేదని, మీరే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడాలం టూ కవిత కి కలెక్టర్ రాజర్షి షా. సూచించారు. కేంద్రంతో తానే మాట్లాడతానని కవిత రైతు లకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల క విత కలెక్టర్ తో మాట్లాడుతూ పత్తి కొనుగోలు చేసేందుకు 12 శాతం తేమ ఉండాలని అం టున్నారు మరి మొంథా తు పాన్ వర్షాల కారణం గా 25 శా తం తేమ వచ్చిందని,ఇక్కడి పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు తెలియజేయాలని కోరారు. ప్రైవేట్ వారికి అమ్ము కోవటం వల్ల పత్తి రైతులకు ఒక్క బండికి రూ. 50 వేలు నష్టం వస్తుందని,తేమశాతం పెంచే ఆర్డర్ ను మీరు ఇవ్వలే రా? సమస్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లా రా? అని ప్రశ్నించారు. అన్ని జిల్లాలో పత్తి రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉందని, మీరు ఏ మీ చేయలేని స్థితిలో ఉన్నా రా? ఈ పరిధిలో ఉన్నంత వర కు పత్తి రైతులకు మేలు చే యండి అని కోరారు. ప్ర భు త్వం నుంచి గైడ్ లైన్స్ వచ్చే వ రకు కనీసం కొనుగోళ్లు ఆపే యండి? మమ్మల్నే కేంద్ర టెక్స్ టైల్ మంత్రితో మాట్లాడ మంట రా? మీరు ఏమీ చేయలేరా.



# తర్ణంబ్రిడ్జి ని వెంటనే పూర్తి చేయాలి

**తెలంగాణ జాగృతి అధ్యక్షురా లు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుం ట్ల కవిత**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** జైనథ్, బేల మండలాల మధ్య ఉన్న తర్ణం బ్రిడ్జి నిర్మాణం త్వ రగా పూర్తి చేయాలని తెలంగా ణ జాగృతి అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత డిమాండ్ చేశారు. రాష్ట్ర జాగృతి జనంబాటలో బాగంగా జైనథ్ , బేల మండ లాల మధ్య గల తర్ణం బ్రిడ్జి ని సోమవారం తెలంగాణ జాగృ తి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ త ర్ణం బ్రిడ్జిని వెంటనే పూర్తి చే యాలని అన్నారు.మనం బేల జైనాథ్ మండలాల మధ్యలో ఉన్నామని,ఇక్కడ బ్రిడ్జి కోసం స్థానిక ప్రజలు ఫైట్ చేస్తే గానీ రూ. 4 కోట్లతో చిన్న బ్రిడ్జి కట్టా రని అన్నారు. ముందు రోడ్ కట్టి తర్వాత బ్రిడ్జి కడుతారు. కానీ ఇక్కడ అటు, ఇటు రోడ్ వేసి చిన్న బ్రిడ్జి కట్టారని అన్నా రు. పాత బ్రిడ్జి ని కూడా కూల గొట్టారని, దీంతో టూవీలర్స్ వె ళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. భారీ వర్షాలు, వరద లకు ఇక్కడ పలు సందర్భాల్లో లారీలు కొట్టుకు పోయాయని అన్నారు.ఇక్కడున్న తర్ణం బ్రిడ్జి కట్టకపోతే మహారాష్ట్రతో కూ డా కనెక్టివిటీ పోయే పరిస్థితి ఉందని అన్నారు.రెండు మం డలాల్లోని వందలాది గ్రామాల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడు తున్నారని పేర్కొన్నారు. సమ స్య తీరాలంటే ప్రభుత్వం వెంట నే తర్ణం బ్రిడ్జిని పూర్తి చేయాల ని డిమాండ్ చేశారు.స్థానికంగా ఎంపీ, ఎమ్మెల్యేలు ఉండీ కూ డా ఈ సమస్యను పట్టించు కో వాలని అన్నారు.తర్ణం బ్రిడ్జి పూర్తయ్యే వరకు జాగృతి కా ర్యకర్తలు కూడా ప్రభుత్వం పై పోరాటం చేస్తారని కవిత హె చ్చరించారు.

# రెండు పడక గదుల ఇళ్లను ఈ నెలాఖరులోగా లబ్ధిదారులకు పంపిణీ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 3, (ప్రజా జ్యోతి):** రెండు పడక గదుల ఇళ్లను ఈ నెలాఖరుకల్లా అర్హులైన లబ్ధి దారులకు పంపిణీ చేసేలా అ న్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధి కారులను ఆదేశించారు. సోమ వారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కెఆర్కే, మావలలోని రెండు పడక గదు ల ఇళ్ల కేటాయింపు, మౌలిక సదుపాయాల కల్పన, మర మ్మతుల పనులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కెఆర్కే కాలనీ, మావలలో నిర్మించిన 982 రెం డు పడక గదుల ఇళ్లను నవం బర్ నెలాఖరుకల్లా లబ్ధిదారు లకు అందజేయాలన్నారు. ఇందుకోసం త్రాగునీరు, విద్యు త్, రోడ్లు వంటి మౌలిక సదు పాయాల పనులను వేగవం తంగా పూర్తి చేయాలని విద్యు త్, మున్సిపల్ అధికారులకు సూచించారు. ఇప్పటికే నిర్వ హించిన లక్కీ డ్రా ద్వారా 618 మంది లబ్ధిదారులను గుర్తిం చామని, వార్డ్ ఆఫీసర్లు ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి అర్హులు, అనర్హులను తేల్చి జాబితాల ను సిద్ధం చేయాలనీ ఆదేశిం చారు. %ా1, ా2, ా%3 కేటగిరీల వారీగా జాబితాలలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు అందేలా చ ర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ చౌహాన్, ఆర్అండ్బీ శాఖ ఈఈ నర్సయ్య, జిల్లా హౌసిం గ్ నోడల్ అధికారి షకీర్, ము న్సిపల్ కమిషనర్ రాజు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొ న్నారు.

# రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనలకు లోబడి కొనుగోలు జరపాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 3, ప్రజా జ్యోతి:** రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం తాండూర్ మండల కేంద్రంలో గల మహేశ్వరి కాటన్స్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఇటీవల వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో పత్తి ఉత్పత్తి తక్కువ అయిందని, సి సి ఐ ద్వారా మద్దతు ధరతో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికిఅనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు.

# 42% బీసీ రిజర్వేషన్ సాధించితీరుతాం : బీసీ జిల్లా జేఏసీ చైర్మన్ రూప్నర్ రమేష్

**ఆసిఫాబాద్ నవంబర్ 03 ప్రజా జ్యోతి:** బీసీ సమాజానికి 42 శాతం రిజర్వేషన్లు సాధించితీరుతామని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ రూప్నర్ రమేష్ ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కలింగ భవనంలో జరిగిన రాష్ట్ర బీసీ జేఏసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన జిల్లా జేఏసీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుండి దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని నిర్మించేందుకు అన్ని శక్తులను వినియోగిస్తామని తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం నిర్వహిస్తామని, 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు విశ్రాంతి తీసుకోమని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల పట్ల చిత్తశుద్ధి కనబరిచి, జనాభా ప్రామాణికత ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నూతనంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జేఏసీ చైర్మన్‌గా ఎన్నికైన రూప్నర్ రమేష్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. రానున్న రోజుల్లో రమేష్ నాయకత్వంలో బీసీ ఉద్యమాన్ని మరింత బలపరచాలని, జిల్లా స్థాయిలో 42% రిజర్వేషన్ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, వైస్ చైర్మన్లు పొన్న రమేష్, మాచర్ల శ్రీనివాస్, డాక్టర్ మీరాజ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు పుల్గం వెంకటేష్, బొట్టుపల్లి ప్రశాంత్, సిరికొండ కృష్ణ (సిటీ కింగ్), శెండే నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభం.

**లక్షెట్టిపేట నవంబర్ 3,(ప్రజాజ్యోతి):** లక్షెట్టిపేట మండలం గుల్లకోట గ్రామంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఈ నెల 4వ తేదీన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ తెలిపారు. 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం !

- పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి

**ఆసిఫాబాద్ నవంబర్ 03 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ పట్టణంలోని మోడల్ పాఠశాల- కళాశాలలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించరు ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత టిఆర్ఎస్ పద్ధతిని అవలంబిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను పాల్పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించినటువంటి టాయిలెట్ సమస్య దారుణంగా ఉంది. ముఖ్యంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా కూడా అనేక పాఠశాలలో మూత్రశాలలు లేక విద్యార్థులు ఆరుబయటే వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడుతుంది. అదేవిధంగా పాఠశాలలకు సంబంధించినటువంటి స్కావెంజర్ పోస్టు ఇంతవరకు భర్తీ చేయకుండా ఉన్నటువంటి సందర్భాల్లో విద్యార్థులే లేదా ఉపాధ్యాయులే ఊడిస్తున్నటువంటి పరిస్థితి. ఇదే సందర్భంలో అనేక పాఠశాలలో పాత భవనాలలో ఉంటూ వర్షాకాలంలో వర్షాలు ఊరుస్తూ కొన్ని పాఠశాలల్లో నూతన బిల్డింగులు లేక అనేకమైనటువంటి ఇబ్బందులతో విద్యార్థులు చదువుతూ అభ్యసిస్తున్నటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులతో పాటు నాన్ టీచింగ్ పోస్టును అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించి అన్ని సౌకర్యాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది, లేని పక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి పెందుర్ నితిన్, జిల్లా కమిటీ సభ్యులు అయ్యూబ్ ఖాన్, జాడి వంశి, జగజంపుల తరుణ్, షేక్ సమీర్, దుర్గం లక్ష్మణ్, చునార్కర్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.




## గాలి కుంట వ్యాధి నివారణ టీకాల శిబిరం.....

**వాంకిడి,నవంబర్ 03( ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని పశు వైద్య శాల ఆధ్వర్యంలో సోమవారం చౌపాన్ గూడ గ్రామపంచాయతీ పరిధిలో 500 పశువులకు టీకాలు వేయించడం జరిగిందని పశువైద్య సాయకులు రాజు, గోపాలమిత్ర లాలాజీ, కనర్గావ్ ఓ ఎస్ వినోద్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలి

**కాసిపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ (యప) గ్రామంలో దేవాపూర్ ఎస్సై గంగారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాలకు సంబంధించి ప్రజలకు పలు సూచనలను చేశారు రహదారి భద్రత నిబంధనలను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, సిగ్నల్ జంపింగ్, అతివేగంతో వాహనాలు నడపరాదన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారుల తో ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశంలో రోడ్డు భద్రత అనేది ఒక క్లిష్టమైన సమస్య. ఇది రోజు వారి జీవితాలను ప్రభావితం చేస్తుంది దీనిని పరిష్కరించడానికి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలి.




**లక్షెట్టిపేట, నవంబర్ 3(ప్రజాజ్యోతి ):** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలని సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ ప్రజావాణిలో తహసిల్దార్ దిలీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం నూతన భవనం నిర్మించిందని ఈ ఆసుపత్రికి లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మూడు మండలాల నుంచి ప్రజలు వైద్యం కొరకు నిత్యం వస్తుంటారని పేర్కొన్నారు. కానీ వైద్యులు, సిబ్బంది కొరత ఉండటం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడంలో ఇబ్బందులు కలుగుతున్నాయని, నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా డిఎంహెచ్ఓ, డిసిహెచ్, ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులను సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అడ్లూరి అక్షయ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ భక్తుల పాదయాత్ర.



వాంకిడి మండలం గ్రామల నుండి తొంకుని కి హనుమన్ భక్తులు పాదయాత్ర చేస్తున్న గ్రామాలు ఇందాని, లెండి గూడా, తేజాపూర్, సారండీ, నార్లపూర్, అర్లి, దాభ,దొడ్డిగూడ,వాంకిడి నుండి తొంక్కిని గల ఆలయానికి కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండి 600 పై గా భక్తులు ఆలయానికి పాదయాత్రలకు బయలుదేరారు.. ఈ సందర్భంగా చిరు వ్యాపారస్తులు భక్తులకు దారి పొడుగునా నీటి వాసతి, కొందరు అరటి పండ్లు, నీరు, కల్పించారు. జై బోలో హనుమాన్ అనుకుంటూ నినాదాలు చేస్తూ భక్తుల పాదయాత్ర కొనసాగిస్తూ బయలుదేరారు...

# భారీగా తరలి వచ్చిన భక్తులు





- ప్రారంభమైన స్వామి ఉత్సవాలు
- వ్రతాలు ఆచరించిన 542మంది దంపతులు
- బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ ఏ భాస్కర్,ఏసిపి ప్రకాష్

**దండేపల్లి,నవంబర్ 3(ప్రజాజ్యోతి):** తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం భక్తులు భారీగా తరలివచ్చారు. కార్తీక మాసం త్రయోదశి కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో మార్మోగింది. ముందుగా పక్కనే ఉన్న గోదావరి నదిలో స్నానం ఆచరించి గుట్టకు వచ్చి మొక్కును చెల్లించుకున్నారు. సుమారు 542 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు.

**ప్రారంభమైన ఉత్సవాలు**

కార్తిక మాసం ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యావాచనం, అంకురారోపణము, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర హవవన ములు, బలిహరణ, తీర్థ ప్రసాద వితరణ తదితర పూజలు నిర్వహించరు.

**ఏర్పాట్లు పరిశీలన**

కార్తీక పౌర్ణమి రోజున భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున డీసీఎ ఏసిపి, సిఐఎస్సై ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహనాలు నియంత్రణ, బందోబస్తు ఏర్పట్లను, క్యూలైన్లను పరిశీలించి తగు సూచనలు చేసినారు.

# నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు





- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**దండేపల్లి,నవంబర్ 3 ప్రజాజ్యోతి:** నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దండేపల్లి మండలం కన్నెపల్లిలోని వెంకటేశ్వర కాటన్ మిల్ లో సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, సి. సి. ఐ అధికారులు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి స్థాయిలో 75 శాతం స్లాట్ లు బుక్ అయిన తర్వాత స్థాయిలో బుకింగ్ ఓపెన్ అవుతుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు నిబంధనల ప్రకారం పత్తిలో 8 నుండి 12 తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ యువత మేలుకో -మార్పు నీ చేతుల్లోనే

**దెబ్బటి ప్రవంతి**



**కాగజ్ నగర్ టౌన్: నవంబర్ 03 (ప్రజా జ్యోతి):** దేశం అభివృద్ధి చెందాలంటే యువత మేల్కొనాలి, సమాజంలో మార్పు తీసుకురావాలి అని నంబాల గ్రామానికి చెందిన దెబ్బటి ప్రవంతి పిలుపునిచ్చారు అలాగే వారు వివరిస్తూ యువతకు ఇలా సూచనలు చేశారు. ఓ యువత మేలుకో ఎక్కడ తప్పు జరుగుతుంది, ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశం ఏనా, పౌరసత్వం దేనికి నీకు ఎన్నో యుద్ధాలు చేసి తెచ్చుకున్న స్వతంత్ర, గణతంత్ర దినోత్సవాలు దేనికి, మన కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులు మనం ఎలా బ్రతకాలి అనుకున్నారు, కానీ మనం ఎలా బ్రతుకుతున్నాం, డబ్బుకు ఓటుని అమ్ముకుంటున్నాం. చివరికి మన జీవితాలను వాళ్ళ అరికాలి చెప్పు కింద పెడుతున్నాం. ఇంకా ఎప్పుడు మార్పు వస్తుంది, మార్పు రావాలి అంటే ఎవరు మారాలి, మద్యం మాయలో పడుతుంది సమాజం. అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యా, వైద్యం మాత్రమే ఉచితం అందువల్ల ఉన్నత స్థాయి,పేద స్థాయి భేదం లేదు .చదువుకే విలువ.కానీ మనదేశంలో అవి రెండు మాత్రమే ఖరీదు మిగతావి ఉచితం. ఎందుకు ఇవన్నీ నాటకాలు, ఉచితం కావాలా, ఉద్యోగం కావాలా నువ్వే ఆలోచించుకో. ఓ యువత నిరుద్యోగులు ఎందుకు ఎక్కువ అవుతున్నారు, నాణ్యమైన విద్య లేఖన (లేదా) పని చేసే ధైర్యం లేఖన. మన దేశం వాళ్లు చదువుకు వేరే దేశానికి ఎందుకు వెళుతున్నారు. వెళ్లి అక్కడే ఎందుకు జీవిస్తున్నారు, ఇక ఆలస్యం వద్దు ముందడుగు వేయాల్సిన సమయం వచ్చింది.

**అసలు చదువు(విద్య) అంటే**

- నువ్వు స్వతంత్రంగా స్వేచ్ఛగా మాట్లాడితే అదే చదువు
- ప్రశ్నించే తత్వాన్ని పెంచి తప్పు,ఒప్పుల మధ్య బేధాలను నేర్పించేది అదే చదువు
- నువ్వు ఇతరుల మీద ఆధారపడకుండా నీ కాళ్ళ మీద నువ్వు నిలబడితే అదే చదువు
- నీకు మూడు పూటలు తిండి పెట్టేది,నీతోపాటు ఇతరులకు తిండి పెట్టమని చెప్పేది అదే చదువు
- ఈ సమాజంలో నిను నిలబెట్టి, అన్యాయని నిలదీసి న్యాయాన్ని గెలిపించమనే ధైర్యం ఇచ్చేది చదువు
- మార్పు కోసం ప్రయత్నం చెయ్యమని ప్రోత్సహించేది చదువు, ఇన్ని లక్ష్యాలను 20 సంవత్సరాల చదివావు. మరి ఎందుకు దేశం కోసం ఆలోచించట్లేదు, భారతదేశం మీకు చాలా ఇచ్చింది అంటున్నావే మరి దేశం కోసం నువ్వేం చేశావు, నీకు నువ్వు ప్రశ్నించుకో. నీ అంతరాత్మని అడుగు అనంతమైన ఈ విశ్వంలో ఆధారపడని దేశంగా మన దేశం మొట్టమొదటగా ఎప్పుడు వస్తుంది అని ఆలోచనలు వదులు ఆధారాలను సేకరించు. అందరికీ మంచి జరగాలి అని ప్రయత్నించు. నీకు తోడుగా మేమంతా ఉంటాం. ఓ యువత నీ జీవితం, నీ పరిస్థితి, నీ తలరాత మారాలంటే ఒకటే పరిష్కారం అదే చదువు, నీ కోసం కాదు దేశం కోసం చదువు. దేశంలోని ప్రజల జీవితాల కోసం చదువు. నలుగురికి ఆదర్శంగా నిలువు.ఎందుకంటే చదువు ఒక్కటే మనల్ని ధనవంతుణ్ణి చేస్తుంది, విజ్ఞానవంతుణ్ణి చేస్తుంది, శ్రీమంతుణ్ణి చేస్తుంది, ఈ భారత దేశ సమాజంలో భాగస్వాముల్ని చేస్తుంది, చదువు చేయలేనిది ఏదీ లేదు. అందుకోసమే దేశం కోసం చదువుదాం ఇకనైనా బాగుపడదాం. యువత కదులు, ఇక మేలుకో, మార్పుకు శ్రీకారం చుట్టి ప్రారంభించు. కనీసం ఒక్క యువతనైన దేశ మార్పు కోసం రగిలించుతుంది అని ఆశపడి రాశాను. మన దేశానికి మనం ఏదో ఒకటి చేద్దాం. మార్పు కోసం చదువుదాం. ఉన్నత శిఖరంలో నా భారతదేశం ఉండాలి అని కోరుకుంటున్నాను. కష్టపడదాం అని అన్నారు నా భారత దేశంలో ఎందరో మహానుభావులు, పౌరులు ప్రాణ త్యాగాలు చేశారు. వాళ్ల కోసం అయినా కనీసం వాళ్ల రుణం తీర్చుకోవడానికి అయినా ప్రయత్నిద్దాం..

# విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం!



పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి.



**సిర్పూర్ (టి) నవంబర్ 3,ప్రజా జ్యోతి న్యూస్:** ఈరోజు పిడిఎస్యు ఆధ్వర్యంలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పిడిఎస్యు కమిటీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలోని మోడల్ పాఠశాల/కళాశాలలో సభ్యత్వ నమోదు నిర్వహించారు.ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ! కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ పాత పద్ధతిని అవలంబిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను పాల్పడు తుందని. రాష్ట్రవ్యాప్తంగా విద్యా ర్థులకు సంబంధించినటువంటి టాయిలెట్ సమస్య దారుణంగా ఉందని అన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాల లో మూత్రశాలలు లేక విద్యార్థులు ఆరుబయటే వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడుతుందని. అదేవిధంగా పాఠశాలలకుసంబంధించినటువంటి స్కావెంజర్ పోస్టు ఇంతవరకు భర్తీ చేయకుండా ఉన్నటువంటి సందర్భాల్లో విద్యార్థులు లేదా ఉపాధ్యాయులు ఊడిస్తున్నటు వంటి పరిస్థితి. ఇదే సందర్భంలో అనేక పాఠశాలలో పాత భవనా లలో ఉంటూ వర్షాకాలంలో వర్షా లు ఊరుస్తూ కొన్ని పాఠశాలల్లో నూతన బిల్డింగులు లేక అనేకమై నటువంటి ఇబ్బందులతో విద్యా ర్థులు చదువుతూ అభ్యసిస్తు న్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు.కాబట్టి జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులతో పాటు నాన్ టీచింగ్ పోస్టును అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించి అన్ని సౌకర్యాలు కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చెప్పి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు.లేని పక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వ హించాల్సి వస్తుందని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి పెందూర్ నితిన్, జిల్లా కమిటీ సభ్యులు అయ్యుబ్ ఖాన్, జాడి వంశి, జగజంపుల తరుణ్, షేక్ సమీర్, దుర్గం లక్ష్మణ్, చునార్కర్ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు రహదారి భద్రత నిబంధనల ను పాటించాలి

- బాధ్యతయుతంగా డ్రైవ్ చేయాలి

**కాసిపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** సోమవారం కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమగూడెం లో ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు కలవరానికి గురి చేస్తున్నాయని అన్నారు.వాహనదారులు అజాగ్రత్త, అతివేగంగా వాహనాలను నడపడం తోనే మనుషుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని అన్నారు డ్రైవింగ్ లో తొందరపాటు తగదని సూచించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీటు బెల్ట్ ఉపయోగించకపోవడం, సెల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం, అతి వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా భద్రత చర్యలను వివరించారు ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, కాసిపేట ఎస్సై ఆంజనేయులు, పోలీస్ సిబ్బంది, నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహప్రతిష్టపన కార్యక్రమం

**వాంకిడి,నవంబర్ 03(ప్రజాజ్యోతి.):** వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గుర్నులే నారాయణ వాంకిడి మండలంలోని చిన్న బెండర గ్రామంలో నూతన శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమం లో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ గుర్నులే నారాయణ గారు పాల్గొని స్వామి వారి దర్శనం తీసుకొని అనంతరం అన్న ప్రసాదం లో పాల్గొని భక్తులతో కలిసి స్వామి వారి ప్రసాదం స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమం లో బెండర మాజీ సర్పంచ్ అన్నారావు వాంకిడి మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు, మెంగజీ, శివాజీ, బాబురావు, గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 10 11 12 తేదీల్లో వరంగల్ లో పిడిఎస్యు మహా సభల పోస్టర్ ఆవిష్కరణను జయప్రదం చేయాలి

✦ బి.సి హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో మహాసభల ఆహ్వాన పోస్టర్ విడుదల


✦ పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జలజంపుల తిరుపతి




**సిర్పూర్ (టి) నవంబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పిడిఎస్యు బీసీ హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10 తేదీ నుండి 12వ తేదీ వరకు రంగంలో నిర్వహించే రాష్ట్ర మహాసభల పోస్టర్లను పిడిఎస్యు నాయకులతో కలిసి ఆవిష్కరిం చిన తలపెట్టిన జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి అనంతరం వారు మాట్లాడుతూ! రాష్ట్ర 23వ మహాసభలను జయ ప్రదం చేయుటకు ఆహ్వాన సం ఘం పోస్టర్ విడుదల చేసిందని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్క రించడంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలం బిం చిన వ్యతిరేక విధానాలనే నేడు అధికారంలో ఉన్నటువంటి కాం గ్రెస్ ప్రభుత్వం అవలం బిస్తున్న టువంటి పరిస్థితి పూరించిందని అన్నారు.అందులో భాగంగానే విద్యార్థులకు సంబంధించినటు వంటి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీరియంబర్స్మెంట్ దాదాపుగా రాష్ట్రవ్యాప్తంగా 2800 కోట్లు పెండింగ్లో ఉన్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు. వీటన్నిటిని కూడా సకాలంలో విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం చిన్న చూపు చూస్తుందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు ప్రభుత్వంతో చర్చలు నిర్వహించి సంపూర్ణ బంద్ ప్రకటించాక వారి తో చర్చల పేరుతో కాలయాపన చేసి విడుదల చేస్తామన్నటువంటి బడ్జెట్ను విడుదల చేయక పోవ డంతో విద్యా సంస్థలను మూసి వేసే స్థితిలో ఉన్నాయని అని అన్నారు. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా చదువుకుంట ున్నటువంటి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని చెప్పి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడీఎస్యు ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో పిడిఎస్యు పట్టణ నాయకులు సమీర్ హాస్టల్ కమిటీ సభ్యులు సుమంత్, కృష్ణ సాయి తేజ గణేష్,రవితేజ,కేశవ్, మహేష్,శ్రీకాంత్ కార్తీక్,సతీష్ జస్వంత్, ఆదర్శ్, కార్తీక్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ- 20 05, డిస్టిక్ ప్రెసిడెంట్ కబీర్ అహ్మద్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సహ చట్టం కార్య కర్తల,దరఖాస్తు దారుల రక్షణ కొరకై

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం2010 సంవత్సరంలో విడుదల చేసిన ఉత్తర్వులు మెమో నంబర్: 33086 అమలు చేసి దరఖాస్తుదారులకు అండగా నిలవాలని ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకు ప్రజా వాణి ఫిర్యాదు



**సిర్పూర్ (టి) నవంబర్ 3, జ్యోతి న్యూస్:** సమాచార హక్కు రక్షణ చట్టం– 2005, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు డిస్టిక్ ప్రెసిడెంట్ కబీర్ అహ్మద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఎన్జీవో సొసైటీలలో ఆర్టిఐ కార్యకర్తలుగా పని పనిచేస్తున్న,ఆక్టివిస్ట్ లు దరఖాస్తుదారుల రక్షణ కొరకు సమీకృత కలెక్టర్ కార్యాలయం లో ప్రజావాణి ఫిర్యాదులో భాగంగా ఫిర్యాదు చేసిన అనంతరం, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదు సమర్పించడం జరిగింది అనంతరం సమాచార హక్కు చట్టం చట్టం జిల్లా అధ్యక్షులు కబీర్ అహ్మద్ మాట్లాడుతూ! సహ చట్టం దరఖాస్తుదారులపై అదేవిధంగా వాస్తవ్యాప్తంగా వివిధ ఎన్జీవో ఆర్గనైజేషన్లలో ఆర్.టి.ఐ కోసం పనిచేస్తున్న కార్యకర్తల రక్ష ణ కొరకు అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2010 సంవత్స రంలో విడుదల చేసిన జీవో ఆర్డర్ ఉత్తర్వులు మెమో నెంబర్: 330 86 అమలు చేయాలని ప్రజా వాణి ఫిర్యాదులో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.కాబట్టి రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉన్న పోలీస్ కార్యాలయలో అదే విధం గా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లో ఉన్న పోలీస్ స్టేషన్ లాలో ఈ జీవోను అమలుపరిచి ఆర్టిఐ కార్యకర్తలకు, సహ చట్టం దరఖాస్తుదారులకు అండగా ఉండాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ ఉన్నత అధికారులు ఆర్టీఐ కార్య కర్తల,దరఖాస్తుదారులపై ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి దావలు కానీ కేసుల చర్యలు తీసుకోవడానికి వీలు లేదని మరియు ఆర్టిఐ కార్య కర్తలపై ఎవరైనా భయభ్రాంతుల కు గురిచేసి బెదిరిస్తే అలాంటి వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా అధ్యక్షు లు కబీర్ అహ్మద్ కోరారు

## గుండి యువకులు ప్రధాన సమస్యలపై వినతి పత్రం సమర్పణ



**ఆసిఫాబాద్ నవంబర్ 03 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలం లోని గుండి గ్రామ యువకులు స్థానిక సమస్యలపై ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన సమస్యలు ముఖ్యంగా బ్రిడ్జి లేకపోవడం మరియు కొమురం భీం ప్రాజెక్ట్ గేట్ల కారణంగా గ్రామ ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు అధికారుల దృష్టికి తెచ్చారు. వివరణల ప్రకారం, కొమురం భీం ప్రాజెక్ట్ గేట్లు గత కొన్ని రోజులుగా నిరంతరం లేపి ఉంచబడటంతో, అవి ఒక నిర్దిష్ట సమయం ప్రకారం పనిచేయకపోవడం వల్ల గ్రామ ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతున్నది. గుండి యువకులు, ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు తగ్గించాల్సినవని గుర్తు చేశారు. ఈ వినతి పత్రాన్ని సోమవారం కలెక్టర్ మరియు ఎమ్మెల్యే కి సమర్పించారు. వినతి పత్రాన్ని సమర్పించిన యువకుల్లో బొట్టు పెల్లి దీపక్ చారి, తాడూరి,సాయి కృష్ణ చారులు ఉన్నారు. వారు గ్రామ ప్రజల సమస్యలను హితబాధ్యతతో అధికారుల దృష్టికి సరించాలని వారు కోరారు



## ఆరెగూడ పాఠశాలకి వాటర్ ఫిల్టర్ విరాళం

**కాగజ్నగర్ రూరల్ : నవంబర్ 03 (ప్రజా జ్యోతి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆరెగూడలో విద్యార్థుల కోసం 26 వేల రూపాయల విలువ గల వాటర్ ఫిల్టర్ను దానం చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కొమ్ము లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, శ్రీ కుడుదల రాజన్ బాబు మరియు స్వరూప గారి కుమార్తె కీర్తిశేషులు కుడుదల నిహారిక జయంతి సందర్భంగా ఈ విరాళం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇస్గం ఎస్ఐ కళ్యాణ్, ఆరెగూడ హైస్కూల్ హెడ్మాస్టర్ పర్ష చంద్రశేఖర్, అలాగే ఉపాధ్యాయులు టి. విజయలక్ష్మి, జిత్తు నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గిరి ప్రసాద్, మెంతుల సత్తయ్య, అమనగంటి సాంబయ్య, సత్తయ్య, గణపతి, సోమయ్య, కోలే రాజు, బెడద తిరుపతి, చాపల శ్రీకాంత్, ఎలుముల దాము తదితరులు పాల్గొని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా జరగాలని ఆకాంక్షించారు.

## యుడైస్ పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం



**కాగజ్నగర్ రూరల్: నవంబర్ 03 (ప్రజా జ్యోతి):** మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులకు యుడైస్ పై శిక్షణా కార్యక్రమం కాగజ్నగర్ మండల విద్య వనరుల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, కిచెన్ గార్డెన్లు, గ్రంథాలయాల వివరాలను యుడైస్ పోర్టల్లో ఆన్లైన్ ద్వారా సరిగ్గా నమోదు చేయాలని సూచించారు. వివరాలను ఈ నెల 10వ తేదీలోపు నమోదు చేసి సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, అనురాధ భాయి, పరస చంద్రశేఖర్, తాటి రవీందర్, వరలక్ష్మి, రిసోర్స్ పర్సన్ బాలకృష్ణ, సిసిఒ మహేష్, ఎంఐఎస్ శ్రీకాంత్ తో పాటు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.





# బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 3 ,( ప్రజాజ్యోతి ):** తానూరు మండలం బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పటిష్ట గస్తీ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం తానూరు మండలం బెల్తారోడా అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అన్ని పంటల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైనందున పక్క రాష్ట్రం నుంచి పంట అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉన్నందున, నిరంతరం పటిష్ట నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ గుండా జిల్లాలోకి ప్రవేశించే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వాహనాల వివరాల నమోదుకు సంబంధించి రిజిస్టర్ పరిశీలించారు. తనిఖీ చేసిన వాహనాల వివరాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని చెప్పారు. ఈ తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో నీరజ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడికి 10 రోజుల జైలు శిక్ష

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**




**నిర్మల్, నవంబర్ 3,(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా దిలావర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాల్వ గ్రామానికి చెందిన బనావత్ ప్రసాద్ అనే వ్యక్తి డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పోలీసులు పట్టుబడాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈరోజు విచారణలో రెండవ తరగతి ప్రత్యేక న్యాయమూర్తి శ్రీ నర్సయ్య నిందితునికి మోటార్ వాహనాల చట్టం ప్రకారం 10 రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరం. అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవు.ప్రమాదకరంగా వాహనాలు నడిపి తమతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు

## ప్రపంచ కప్ విజయంతో ఘన విజయం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు

**లక్ష్మణ చాంద, నవంబర్ 3 (ప్రజా జ్యోతి) :** మహిళల వన్డే ప్రపంచ కప్ విశ్వ విజేతగా తొలిసారి 47 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత దక్షిణాఫ్రికా తో భారతదేశం ప్రపంచ కప్ విశ్వ విజేతగా ఘన విజయం సాధించి దేశ గౌరవాన్ని కాపాడి ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లి ప్రపంచం నలుమూలల చూసేలా భారత దేశ గౌరవాన్ని కాపాడినందుకు సోమవారం రోజున మహిళా క్రికెట్ సోదరీమణులకు లక్ష్మణ చాంద మండల ప్రజల తరపున శుభాకాంక్షలు. అని నిర్మల్ జిల్లా మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఒస రాజేశ్వర్ అన్నారు.

# పిఆర్సీ నీ వెంటనేప్రకటించాలి. బహుజన టీచర్స్ ఫెడరేషన్

**బజార్హత్నూర్,నవంబర్ 3 (ప్రజా జ్యోతి)::** బహుజన టీచర్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో సోమవారం రోజు బజార్హత్నూర్ మండలంలోని వివిధ పాఠశాలలో సంఘం సభ్యత్వనమోదుకార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్సీ నీ ప్రకటించి, అమలు చేయాలని,5 డి ఏ ఉవిడుదల చెయ్యాలని తెలిపారు. ఎస్సీ %డ% ఎస్టీఉద్యోగఉపాధ్యా యులకు పదోన్నతులలో తాత్కాలిక పదోన్నతి పద్ధతులతో( అడ్హాక్ )పదోన్నతి నీ కల్పించటంద్వారా నష్టంజరుగుతుందని,ఈ పద్ధతి నీ రద్దు



చేసి న్యాయం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడుగు మహేందర్, ఉపాధ్యాయులు సంఘమిత్ర, అజ్మత్, అమోల్, జీవన్, శ్రీ లక్ష్మీ,సంతోష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే.

**గ్రీవెన్స్ డే ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం**

**జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరణ**

**జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**

**నిర్మల్, నవంబర్ 3,(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్



లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి.

**జిల్లా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ముందు నిరసన**

**నిర్మల్, నవంబర్ 3,(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ గత నాలుగేళ్లగా పెండింగ్ లో ఉన్న 8500 రూపాయల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల విడుదల చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలుపారు. ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కాలేజీలల్లో 8500 కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం బాధాకరం అని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులను కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కనీసం విద్యార్థుల సమస్యలపై స్పందించే అవకాశం లేదని, మా ఫీజులు మాకు చెల్లించండి అని




విద్యార్థులు రోడ్లు ఎక్కుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించటం దుర్మార్గపు చర్య అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోదని, తక్షణమే స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా ప్రధానా కార్యదర్శి కైలాష్ పి డి ఎస్ యూ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, బిసి సంఘం విద్యార్థి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు శివాజీ మరియు విద్యార్థులు విద్యార్థి నాయకులు

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపుల ప్రక్రియ పూర్తి

**ఆదిలాబాద్ జిల్లాలో మిగిలిన 6 దుకాణాలకు లక్కీడ్రా పూర్తి**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 3, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎక్సైజ్ విధానములో మద్యం కేటాయింపుల ప్రక్రియ ను పూర్తి చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియను సోమ వారం పూర్తి చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మిగిలిన దుకాణాలన్నింటికీ సోమవారం లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు అప్పగించారు. జిల్లాలో మిగిలిన మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 6 దుకాణాల కేటాయింపులు ఈ కార్యక్రమంలో పూర్తయ్యాయి. ఎక్సైజ్ పాలసీ%-2025-%27 ప్రకారం మిగిలిన 6 షాపులకు టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తు దారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. ప్రక్రియ మొత్తం ఫోటో, వీడియో రికార్డింగ్‌తో పూర్తి పారదర్శకంగా సాగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా కొన సాగిందన్నారు. డ్రాలో ఎంపికైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లింపు సదుపాయాలను వేదికపైనే కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయగా, తగిన పోలీసు బందోబస్తు కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే. రఘు రామ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, జిల్లా అధికారులు, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# శాంతి సౌభాగ్యాల కోసమే కుంకుమ పూజలు

**వేద పండితుడు చక్రపాణి నరసింహామూర్తి**



**ఖానాపూర్ నవంబర్ 3( ప్రజా జ్యోతి):** భగవత్ ఆరాధన ఆధ్యాత్మిక చింతనలో ముఖ్యంగా మహిళల సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజల వల్లే శాంతి సౌభాగ్యాలతో పాటు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని నిర్మల్ జిల్లా ఖానాపూర్ లక్ష్మి వెంకటేశ్వర స్వామిఆలయ వేద పండితుడు చక్రపాణి నరసింహామూర్తి అన్నారు పట్టణంలో గల లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ 41 వ బ్రహ్మోత్సవాల సందర్భంగా కార్తిక సోమవారం మహిళలచే సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని వందలాదిమంది మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని పసుపు కుంకుమల గౌరమ్మ పూజ అంటేనే సౌభాగ్యానికి చిహ్నంగా లక్ష్మీ పార్వతి సరస్వతి దేవతల అనుగ్రహ ఆశీర్వాదాలు సిద్ధిస్తాయని నరసింహ మూర్తి ఈ సందర్భంగా కళ్ళ కట్టినట్లుగా కుంకుమ పూజల గూర్చి వివరించారు ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగడానికి మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చర్యలు తీసుకుంది కుంకుమ పూజ అనంతరం భక్తులకు అన్నదాన%శీ% కమిటీ నిర్వహించింది కార్యక్రమంలో భక్తులతో పాటు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అడ్డకట్ల రాజన్న నిమ్మల రమేష్ ఉపాధ్యక్షులు తుమ్మనపల్లి లక్ష్మణ్ కమిటీ కార్యవర్గం నడిమట్ల రమేష్ సుధాకర్ సాంబార్ ఎల్లప్ప రామ్ లక్ష్మణ్ రామ్ చిన్న భీమన్న సింగు ప్రవీణ్ కుమార్ అంజయ్య తిరుపతి చైతన్యచైతన్య షికారి రవి రాజేష్ రాజు. తదితరులు పాల్గొన్నారు

# అడెల్లి పోచమ్మ నూతన ధర్మకర్తలుగా ప్రమాణస్వీకారం



**సారంగాపూర్,నవంబర్ 03, ప్రజా జ్యోతి:** అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి ఆలయానికి కొత్త ధర్మకర్తగా కొత్తపెల్లి అనసూయ రాజేశ్వరరావు లోకేశ్వరం మండలానికి చెందిన నారాయణ రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేవాదాయ శాఖ ఈవో భూమయ్య ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించగా, అనంతరం అనసూయ రాజేశ్వరరావు, నారాయణరెడ్డి బాధ్యతలను స్వీకరించారు. స్థానిక ప్రజలు, నాయకులు కొత్త ధర్మకర్తకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ అబ్దుల్ హాదీ, నిర్మల్ మార్కెట్ చైర్మన్ సోమా బిమ్ రెడ్డి, ఏఎం.సి చైర్మన్ అయిర నారాయణ రెడ్డి,మండకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భోల్లోజీ నర్సయ్య, వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి నాయకులు విలాస్ రావు, మాధవ్ రావు,నవీన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు, దేవాలయ ధర్మకర్త లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన పడ్వాల్ ధీరజ్ను ఆయన తల్లిదండ్రులను సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.



**బజార్ హత్నూర్, నవంబర్ 3(ప్రజా జ్యోతి): :** బజార్ హత్నూర్ మండలంచందు నాయక్ తండా గ్రామానికి చెందిన పడ్వాల్ ప్రకాష్ దుర్పత బా యిల పుత్రుడు పడ్వాల్ ధీరజ్ నీట్ పరీక్ష రాసి ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్లో సీటుసాధించినవిషయంతెలుసు కున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సోమవారం రోజు విద్యార్థినీ అభిన దించారు. దీరజ్ను, ఆయన తల్లి దండ్రులను సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక ముందు కూడా మంచి ఉన్నత చదువు చదువాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పడ్వాల్ బాలాజీ, ఫడ్ జ్ఞానేశ్వర్ పలువురు బుతాయి గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.


# శాంతి సౌభాగ్యాల కోసమే కుంకుమ పూజలు

**వేద పండితులు చక్రపాణి నరసింహామూర్తి**





**ఖానాపూర్ నవంబర్ 3( ప్రజా జ్యోతి):** భగవత్ ఆరాధన ఆధ్యాత్మిక చింతనలో ముఖ్యంగా మహిళల సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజల వల్లే శాంతి సౌభాగ్యాలతో పాటు ఆయురారోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని నిర్మల్ జిల్లా ఖానాపూర్ లక్ష్మి వెంకటేశ్వర స్వామిఆలయ వేద పండితులు చక్రపాణి నరసింహామూర్తి అన్నారు పట్టణంలో గల లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ 41 వ బ్రహ్మోత్సవాల సందర్భంగా కార్తిక సోమవారం మహిళలచే సామూహిక కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని వందలాదిమంది మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొని పసుపు కుంకుమల గౌరమ్మ పూజ అంటేనే సౌభాగ్యానికి చిహ్నంగా లక్ష్మీ పార్వతి సరస్వతి దేవతల అనుగ్రహ ఆశీర్వాదాలు సిద్ధిస్తాయని నరసింహ మూర్తి ఈ సందర్భంగా కళ్ళ కట్టినట్లుగా కుంకుమ పూజల గూర్చి వివరించారు ఈ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగడానికి మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చర్యలు తీసుకుంది కుంకుమ పూజ అనంతరం భక్తులకు అన్నదాన%శీ% కమిటీ నిర్వహించింది కార్యక్రమంలో భక్తులతో పాటు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అడ్డకట్ల రాజన్న నిమ్మల రమేష్ ఉపాధ్యక్షులు తుమ్మనపల్లి లక్ష్మణ్ కమిటీ కార్యవర్గం నడిమట్ల రమేష్ సుధాకర్ సాంబార్ ఎల్లప్ప రామ్ లక్ష్మణ్ రామ్ చిన్న భీమన్న సింగు ప్రవీణ్ కుమార్ అంజయ్య తిరుపతి చైతన్యచైతన్య షికారి రవి రాజేష్ రాజు. తదితరులు పాల్గొన్నారు


# యా బిన్ మొక్కజొన్న కొను గోలు కేంద్రలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలి**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 3, (ప్రజా జ్యోతి):** నేరడిగొండ, బోథ్, ఇచ్చోడ, తాంసి, భీంపూర్, మండల కేంద్రలలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సో యాబి న్, మొక్క జొన్న, కొనుగోలు కేంద్రాలని బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ సోమవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రైతుల మీద ఈ ప్రభుత్వానికి చిత్త శు ద్ధి లేదు అని అన్నారు. కిషన్ కపాస్ యాప్ ద్వారా రైతులకు చాలా ఇబ్బందులు వస్తున్నా యని, ఆ యాప్ ఇప్పుడే అమ లు చేయకుండా క్రమ క్రమంగా యాప్ మొదలు పెట్టాలి అని అన్నారు. చాలా మంది రైతుల వద్ద సెల్ ఫోన్లు లేవు ఉన్న నెట్వర్కులు లేవు కావున ఈ ఒక టి రెండు సంవత్సరాలు పాత పద్ధతి ద్వారానే పత్తి కొనుగోలు చేయాలి అని అన్నారు. రైతు లు ఎవరుకూడా దళారులకు పంట అమ్మి మోసపోవద్దు అ ని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ పార్టీ నా యకులు, అధికారులు, కార్యక ర్తలు, అభిమానులు తదితరు లు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**బోథ్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని పలు జిన్నింగ్ మిల్లులలో సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈనెల 6 నుంచి పత్తి కొనుగోల్లు కానున్నాయని తెలిపారు.



# ముగిసిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరాలు

**-గ్రామీణ స్థితిగతులపై ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సర్వే**

**-పలు ప్రభుత్వ పథకాలపై ఆరా తీసిన విద్యార్థులు**




**బోథ్, నవంబర్,3 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని కంటేగాం, బాబెర తండా గ్రామాల్లో వాగ్దేవి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శీతకాల శిబిరాలు సోమవారం ఘనంగా ముగిశాయి. గత నెల 28వ తేదీన ప్రారంభమైన ఈ శిబిరాలు వారం రోజుల పాటు కొనసాగాయి. ముగింపు రోజు సందర్భంగా గ్రామాల్లోని వాలంటీర్లు సమగ్ర సర్వే నిర్వహించారు. గ్రామస్తుల స్థితిగతులు, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, అక్షరాస్యత స్థాయి, మరుగుదొడ్ల , ఇంటి పరిస్థితులు, ఇతర ముఖ్యమైన అంశాలపై ఈ సర్వే జరిగింది. ఈ సర్వే రిపోర్టును త్వరలోనే ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు ప్రోగ్రాం అధికారులు తెలిపారు. అనంతరం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో గ్రామ పెద్దలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు కార్తీక్, సతీష్, సురేష్తో పాటు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరాల ద్వారా గ్రామస్తులకు అందించిన సేవల పట్ల గ్రామ పెద్దలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజలకు చేరువగా వైద్య సేవలు

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ పల్లెదవఖానా ప్రారంభం**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 3, (ప్రజా జ్యోతి):** పల్లె దవఖానాల ఏర్పాటుతో ప్రజలకు వైద్య సేవలు మరింత తగా చేరువయ్యే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్ లోని 170 కాలనీలో ఆయుష్మా న్ ఆరోగ్య మందిర్ కింద నూత నంగా ఏర్పాటు చేసిన పల్లె ద వాఖానాను జిల్లా వైద్యాఆరో గ్య శాఖ అధికారి డాక్టర్ నరేం దర్ రాథోడ్ తో కలిసి సోమవా రం ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు చే సిన ఎమ్మెల్యే దవఖానాలోని వైద్య సేవలు, తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రూ.20 లక్షల రూపాయలతో ఈ పల్లె దవఖానాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వ రలో కాంపౌండ్ వాల్ నిర్మాణం తో పాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చా రు. పల్లె, బస్తీ దవఖానాల ఏ ర్పాటుతో ఆయా కాలనీలోనే వైద్య సేవలను అందించేందు కు అవకాశాలు ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా మహిళ లకు ఈ దవఖానాలు ఎంతగా నో ఉపయోగపడతాయని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది, బిజె పి నాయకులు స్వామి రెడ్డి, తి రుమలేష్, ముకుంద రావు త దితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వర గా పరిష్కరించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 3, (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో అంది న దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరి ష్కరించే విధంగా చర్యలు తీ సుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజె క్టు అధికారి ఖుష్బూ గుప్తా అ న్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కా ర్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తు లు స్వీకరించారు. తాండూర్ మండలం పెగడపల్లి గ్రామాని కి చెందిన అరికెలా శంకర్ తన కు ట్రాక్టర్ లోన్ మంజూరు కో రుతూ అర్జీ సమర్పించారు. సిరికొండ మండలం రాయిగూ డ గ్రామానికి చెందిన అశోక్ తనకు ఏదైనా ఆశ్రమ పాఠశా లలో ఉద్యోగం ఇప్పించమని కోరుతూ అర్జీ సమర్పించారు. లింగాపూర్ మండలం రాగాపూ ర్ గ్రామానికి చెందిన టెకం భీ ము తమ గ్రామానికి సి సి రో డ్డు మంజూరు చేయాలని కోరు తూ అర్జీ సమర్పించారు. వివి ధ ప్రాంతాల నుండి వచ్చిన ప్ర జలు పింఛన్, ఇందిరమ్మ ఇం డ్లు, రైతు భరోసా, స్వయం ఉ పాధి పథకాల మంజూరు, వ్య వసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరి ష్కరించాలని దరఖాస్తులు అం దజేశారు. ఈ సందర్భంగా ప్రా జెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖా స్తులను సంబంధిత శాఖల స మన్వయంతో ప రిష్కరించే ది శగా చర్యలు తీ సుకోవాలని అ ధికారులను ఆ దేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధి కారులు తదితరులు పాల్గొన్నా రు.







# అధిక వర్షాలతో మొక్క జొన్న కర్రకంకుల మీద మొలిసిన మొలకలు.

## -మొక్కజొన్న రైతులకు తీరని శోకం.



**బజార్ హత్నూర్, నవంబర్ 3(ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండలంలో ని రైతుల పరిస్థితి దీనంగా తయారు అయినది.రైతులపై ప్రకృతి ప్రకోపం చూపడంతో వారి పరిస్థితి తీరని శోకంలా తయారు అయినది. అధిక వర్షాలు (అతివృష్టి )కారణంగా చింతల్ సాంగ్వి శివారములోని కొడారి నరేష్ అనే రైతు మొక్క జొన్న కర్ర లమీద మొలకలు మొలిశాయి. ఆయన తన రెండున్నర ఎకరాల చేనులో సోమవారం రోజుమొక్క జొన్న కోత కోస్తున్న సమయంలో కంకులపై గింజలకు మొలకలు వచ్చిన దృశ్యాలు పలుచోట్లా అగుపించాయి.మండలంలోని ఈ ఒక్క శివారంలోనేసుమారు 200 ఎకరాలు ఆ పైన రైతులు మొక్క జొన్న పంటను సాగు చేశారు.ఇక మండలం లోని వివిధ గ్రామంలలో కూడా ప్రకృతి విలయంతో నష్టం చవి చూసిన రైతులున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలుపంట దెబ్బ తిన్న రైతులను గుర్తించి వారిని ఆదుకోవాలని రైతుల విన్నపం.


# ఘనంగా అడెల్లి పోచమ్మ పున-ఃప్రతిష్టపన



**సారంగాపూర్, నవంబర్ 03,ప్రజాజ్యోతి:** మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్ఠాపన వేడుకలు సోమవారం నుండి శు క్రవారం వరకు కొనసాగుతాయని సోమవారం ఉదయం అంగరంగ వైభవంగా వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొన్నారు.ఉదయాన్నే భజన బృందాలు, మంగళ వాయిద్యాల నాదం మధ్య అమ్మవారి విగ్రహాన్ని అడెల్లి గ్రామం నుండి ఆలయానికి తీసుక వచ్చి ప్రత్యేక ఏర్పాటు చేసిన నీటిలో విగ్రహాలను జలనివాసం చేసారు . అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, స్థాపిత దేవతల పూజలు, మహాగణపతి హోమం, జలాధివాసం వంటి పవిత్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఆలయానికి వచ్చినభక్తులకు కొట్ల గ్రామానికి చెందిన పుండ్రు నారాయణ రెడ్డి అన్నదానం చేసారు. ఈ కార్యక్రంలో ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్,ఈఓ భూమయ్య, ఆలయ కమిటీ ధర్మకర్త లు,పారిశ్రామిక వేత్త అల్లోల మురళీధర్ రెడ్డి,సొసైటీ చైర్మన్ లు నారాయణ రెడ్డి,మాణిక్ రెడ్డి,నాయకులు వెంకట్ రామ్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, భోల్లోజి నర్సయ్య,దశరథ రాజేశ్వర్, మాధవ్ రావు,ఉట్ల రాజేశ్వర్ ,మారుతి,వివిధ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు అ భివృద్ధికి కీలక ముందడుగు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 3, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో జాయిం ట్ యూజర్ ఎయిర్ ఫీల్డ్ అ భి వృద్ధి కోసం మొత్తం 700 ఎ క రాల భూ సేకరణకు తెలంగా ణకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు సాధ్యసాధ్యాలపై ఎయిర్ పో ర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఇచ్చిన నివేదిక సాను కూలంగా రావడంతో, భూ సేక రణ ప్రక్రియను వెంటనే చేపట్టా లని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ నిర్ణయం ఉత్తర తెలంగాణలో వాణి జ్యం, పర్యాటకం, పరిశ్రమలు, అత్యవసర సేవలు వంటి రం గాలకు ఎంతో మేలు చేయను న్నదని మంత్రి కోమటిరెడ్డి వెం కట్ రెడ్డి తెలిపారు. సమగ్ర ర వాణా మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రాంతీయ అ భివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నా యకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సమతుల్య ప్రాంతీయ వృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతోం దని మంత్రి తెలిపారు. ఆది లాబాద్ త్వరలోనే దేశ విమా నయాన పటంలో కీలక స్థానం దక్కించుకోనుంది అని మంత్రి అన్నారు.



**ABSTRACT**

Transport, Roads & Buildings Department- Development of Joint user airfield at Adilabad in Adilabad District - Acquisition of land admeasuring an extent of Acres 700 for development of Adilabad Airport - Permission Accorded – Orders - Issued.

TRANSPORT, ROADS AND BUILDINGS (AIRPORTS) DEPARTMENT

**G.O.Ms.No. 73** **Dated: 03-11-2025**

Read the following:

1. From TR&B (R.1) Dept., Lr.No.3101/R.I(2)/2018, Dt:22.05.2018.
2. From AGM (BD),AAI, Lr.No.AAI/BD/Telangana/2021-2/726, Dt:17.06.2021.
3. From the Chairman, AAI, New Delhi, DO No.AAI/ PLG/ 501/Adilabad/530, Dt.12.08.2025.
4. From the Director Aviation, Government of Telangana, Hyderabad, Lr.No. TGSACL/082/8/2025, Dt:02.09.2025.

******

**ORDER:**

The Government of Telangana has proposed to take up development of (6) Regional Airports in the State. In the reference 1st read above, Airports Authority of India (AAI) was appointed as Consultant to provide Consultancy Services for preparing the Techno Economic Feasibility Reports (TEFRs) for the (6) Airports.

2. In the reference 2nd read above, the TEFRs were submitted by AAI and indicated feasibility in respect of Adilabad District subject to certain clearances.

3. In the circumstances reported by the Chairman, Airport Authority of India, New Delhi in the reference 3rd read above and as reported by the Director Aviation, Govt.of Telangana in the reference 4th read above, Government after careful examination of the matter directed the District Collector, Adilabad to acquire the land admeasuring an extent of Acres 700 for development of joint user Airport at Adilabad in Adilabad District.

4. The District Collector, Adilabad shall take further necessary action in the matter accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

VIKAS RAJ
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To:

# ప్రజా వాణి అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 3, (ప్రజా జ్యోతి ) :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికా రులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్‌లో జరిగిన ప్ర జావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి ఇందిరమ్మ ఇళ్లు, పెన్ష న్లు, ఉపాధి, భూ భారతి వంటి విభాగాలకు చెందిన దరఖాస్తు లను కలెక్టర్ స్వయంగా స్వీక రించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి లో దరఖాస్తులను సమీక్షించి స కాలంలో పరిష్కరించాలని సూ చించారు. మండల ప్రత్యేక అ ధికారులు ప్రభుత్వ పాఠశాల లను పర్యవేక్షించి, విద్యార్థు ల కు కలిపిస్తున్న వసతులను ప రిశీలించాలని, ఉత్తీర్ణత శాతం పెంచేందుకు నిర్వహిస్తున్న ప్ర త్యేక తరగతులు నిరంతరం ప ర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ, లబ్ధిదా రులకు యాప్ ద్వారా మార్కౌ ట్, ఫోటో అప్‌లోడ్, చెల్లింపుల వివరాలపై అవగాహన కల్పిం చాలని సూచించారు. ఈ ప్ర జావాణి కార్యక్రమంలో అదన పు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీ ఓ స్రవంతి, వివిధ శాఖల అధి కారులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**




**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 3, (ప్రజా జ్యోతి):** దేశ ఐక్యత కోసం మాజీ హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ ప టేల్ చేసిన సేవలు చిరస్మరణీ యమని ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీ క్యాంపు కార్యా లయంలో విలేకరుల సమా వేశాన్ని ఆయన నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎంపీ మా ట్లాడుతూ, దేశ ఐక్యతకు స ర్దార్ పటేల్ చేసిన కృషి అపార మైనదని, ఆయన దూరదృష్టి, ధైర్యసాహసాల వల్లే భారత దే శం ఏకతా బంధంతో కట్టుబడి నిలిచిందని పేర్కొన్నారు. వల్లభ భాయ్ పటేల్ జయంతి సంద ర్భంగా ఈ నెల 12న జిల్లా కేం ద్రంలో 'రన్ ఫర్ యూనిటీ' కా ర్యక్రమం, ఐక్యత ర్యాలీ నిర్వ హించనున్నట్లు ఎంపీ తెలిపా రు. స్వాతంత్ర్య సమరయోధు ల త్యాగాలు, స్ఫూర్తి యువత లో అవగాహన కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. యువత పెద్ద సంఖ్య లో పాల్గొని ర్యాలీని విజయ వంతం చేయాలని ఎంపీ పిలు పునిచ్చారు. సర్దార్ వల్లభ భా య్ పటేల్ జీవితం, సేవలను తెలుసుకోవడం నేటి తరం బా ధ్యతగా భావించాలని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా స మావేశంలో ఎన్‌వైకే యూత్ అ ధికారి శైలి బెలాల్, ప్రింట్, ఎల క్ట్రానిక్ మీడియా అధికారులు పాల్గొ న్నారు.

# ఉట్నూర్ ఐటీడీఏ ఇన్చార్జి ప్రా జెక్టు అధికారిగా యువరాజ్ మర్మాట్

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదే శాలు జారీ**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 3, (ప్రజా జ్యోతి):** ఉట్నూర్ ఐటీడీఏ ఇన్చార్జి ప్రా జెక్టు అధికారిగా యువరాజ్ మర్మాట్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజర్షి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా ఉన్న ఖుష్బూ గుప్త మెటర్నిటీ సెలవు పై ఈ నెల 4 వ తేదీ నుంచి 2026 మే 3 వరకు వెళ్ల నున్నారు. ఈ సందర్భంగా ఉ ట్నూర్ ఐటీడీఏ కార్యాల యం లో సబ్ కలెక్టర్ గా పనిచేస్తున్న యువరాజ్ మర్మాట్ ఐఏఎస్ ను ఇంచార్జీ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా నియమిస్తూ సోమ వారం ఆదిలాబాద్ జిల్లా కలె క్టర్ రాజర్షి షా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు మంగళ వారం 4 వ తేదీ నుంచి అమ లు లోకి రానున్నాయి.



# ఇంకుడు గుంతలతో సామాజిక ప్రయోజనం

**బోథ్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):** ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం వల్ల సామాజికంగా ఎంతో మేలని బోథ్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బోథ్ ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్–ఎస్ రెండవ యూనిట్ ఆధ్వర్యంలో పిప్పల్ దారి గ్రామంలో ఆర్థిక సామాజిక సర్వే నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మరుగుదొడ్ల వాడకం ఇంకుడు గుంతలు వల్ల కలిగే లాభాలను గూర్చి వివరించినట్లు తెలిపారు. అలాగే పలు సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ర్యాలీ నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముత్యం రెడ్డి బందారు సంతోష్, అల్లం రవి, సాయికుమార్, గంగాధర్ , భోజారెడ్డి, స్వామి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నగేష్, అధ్యాపకులు వనజ, ఆసియా బేగం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో దీపారాధనతో కార్తీక శోభ ఆమందిరానికి భక్తుల తాకిడి.

**బజార్ హత్నూర్, నవంబర్ 3(ప్రజా జ్యోతి ):** బజార్ హత్నూర్ మండలకేంద్రం లోని శివాలయంకు సోమవారం రోజు అధిక మొత్తంలో మహిళ లు వచ్చికార్తీకదీపాలువెలిగించారు.దీనితో మందిరం లో దీపాలతో కార్తీక శోభతోవిలసిల్లింది. శివునికి సోమవారం రోజు ఇష్టమైన రోజు కనుక ఈ రోజు భక్తుల తాకిడి ఎక్కువగానేఅగుపించింది.హిందువులు జరుపుకునే ప్రధాన పండుగలలో కార్తీక పౌర్ణమి ఒకటి.ఈ పండుగ శ్రీ మహావిష్ణువుకు ఎంతో ప్రీతికరం అయినదని వేద పండితులు చెపుతుంటారు. దీపావళి లక్ష్మి మాత పూజలు అయిన మరుసటి రోజు నుంచి కార్తీకమాసందీపోత్స వంమొదలుకొనికార్తీకపౌర్ణమితదనంతరం వచ్చేఅమావాస్య వరకు ఈ దీపాలు వెలిగించి మంగళ హారతులు పట్టి ఎంతోభక్తిశ్రద్దలతోపండుగజరుపుంటారు. ప్రతీ రోజు పెందలకడనే నిద్ర నుంచి మేల్కొనిఇళ్ళు,వాకిళ్ళుశుభ్ర పర్చి కల్లాపిచల్లి,అందమైనముగ్గులు వేసి, కొత్త పత్తి తోతయారు చేసిన వత్తులు దీపాలలో వేసి దీపాలు వెలిగిస్తారు.తులసివద్దదీపంవెలిగించి తులసి మాతను పూజిస్తారు. కార్తీక పౌర్ణమి రోజు తులసి పెళ్లి చేసి బంధు మిత్రులకు పిండివంటలుచేసి పండుగసంతోషంగాజరుపుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజునే గురు నానక్ జన్మదినమ్ కనుక ఈ రోజు ఎంతో పవిత్రత కల్గిందని చెప్పవచ్చు.ఈ నెలలోఒకసారిఐనగంగాతీరంఅనగావాగులు, లేదా గోదావరి సమీపంలో ఉంటేగోదావరికి వెళ్లిదీపోత్సవంతో గంగామాతకు హారతులను ఇస్తారు.నదిలో కార్తీక స్నానంలు చేసి వస్తారు.

